**ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను**

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**9963891967**



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం, ఏప్రిల్ 28, 2026 పేజీలు: 6





# నో స్టాక్..!

- కొన్నిచోట్ల లభ్యమైనా.. భారీగా వినియోగదారుల లైన్లు
- దొరకదేమోనని అవసరానికి మించి కొనుగోలు
- జాతీయ రహదారి వెంట నిలిచిపోతున్న వాహనాలు

నిజామాబాద్‌ఏప్రిల్ 27 : మొన్నటివరకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ సంక్షోభానికి ప్రధాన కారణమైన ఇరాన్–ఇజ్రాయిల్– అమెరికా యుద్ధం దాదాపుగా ముగిసింది. ఇక కొరత లేకుండా సరఫరా కొనసాగుతుంది అనుకుంటున్న సమయంలో రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తున్నాయి. ఉన్నచోట్ల మరింత కొరత ఏర్పడక ముందే నిల్వ చేసుకోవాలని ప్రజలు ప్యానిక్ బయ్యింగ్ చేస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సోమవారం పెట్రోల్,

ఇందిరమ్మ ఇళ్ల పథకాల పురోగతిపై

# మంత్రి సమీక్ష




ధర్పల్లిలో ఘనంగా బీఆర్ఎస్

# ఆవిర్భావ వేడుకలు



ఇందిరమ్మ ఇళ్ల పథకాల పురోగతిపై

# మంత్రి సమీక్ష

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 27. (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్లు, టు బిహెచ్కె హౌసింగ్ పథకాల పురోగతి పై హైదరాబాద్‌లోని తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ భవనంలో సోమవారం నిర్వహించిన కీలక సమీక్ష సమావేశంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ , జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. సమావేశంలో పథకాల అమలు వేగవంతం చేయడం, అర్హులైన పేదలకు గృహాలు సమయానికి అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.

లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత, పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం పేదల గృహ స్వప్నాన్ని సాకారం చేయడంలో కట్టుబడి ఉందని, ఇందిరమ్మ ఇండ్లు, టు బిహెచ్కె పథకాలు సామాన్య ప్రజల జీవితాల్లో గొప్ప మార్పును తీసుకువస్తాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , సుదర్శన్ రెడ్డి , సంబంధిత ఎమ్మెల్యేలు, హౌసింగ్ ఎండీ గౌతమ్ , నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ధర్పల్లిలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

ధర్పల్లి,ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ పార్టీ జెండాను ఆవిష్కరించి సంబరాలను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ పార్టీ పోషించిన కీలకపాత్రను ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేశారు.కార్యకర్తలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ శాఖ అధ్యక్షులు రాజ్‌పాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ నల్లసారిక హనుమంత్ రెడ్డి, సితాయిపేట్ సర్పంచ్ సిహెచ్ భూమేష్, ఉప సర్పంచ్ చంద్రకాంత్, శ్రీనివాస్ నాయక్, మాజీద్, నజీర్, రాజేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దుల్లో శనివారమే ఖాళీ

# నో స్టాక్..!

దాదాపు 75 శాతం బంకుల్లో నో స్టాక్ బోర్డులే కనిపించగా.. మిగతా చోట్ల పెట్రోల్ ఉంటే డీజిల్ లేకపోవడం.. డీజిల్ ఉంటే పెట్రోల్ లేకపోవడం వంటి సమస్యలు కనిపించాయి. రెండూ ఉన్నచోట్ల అడిగినంత కాకుండా ఒక్కో మనిషికి ఇంత అని సీలింగ్ పెట్టి.. కొరతను బ్యాలెన్స్ చేయడానికి నిర్వాహకులు ప్రయత్నిస్తున్నారు. ఇక పెట్రోల్, డీజిల్ నిల్వ చేసుకోవడానికి చాలామంది పెద్దపెద్ద క్యాన్లు తీసుకెళ్లి నింపుకుంటున్నారు. వారు ఆయా గ్రామాల్లో రూ. 20 నుంచి రూ. 30 వరకు అధిక ధరకు విక్రయించడం పలుచోట్ల కనిపించింది. ఉమ్మడి పాలమూరు జిల్లాను చీల్చుకుంటూ వెళ్లే జాతీయ రహదారి 44పై ఇంధనం లేక భారీ వాహనాల నుంచి కార్ల వరకు అన్నీ నిలిచిపోతున్నాయి. ప్రధాన సరుకు రవాణా అంతా దేశంలో రోడ్డు మార్గం గుండానే సాగుతుండటంతో ఈ ఇంధన కొరత ధరలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. కొన్నిచోట్ల దాదాపు నాలుగు రోజుల నుంచి నో స్టాక్ బోర్డులే దర్శనిమిస్తుండటం గమనార్హం. అధికారులు మాత్రం కొరత లేదని, ప్యానిక్ బయ్యింగ్ వద్దని చెబుతుండగా.. కొరత లేకపోతే బంకుల్లో నో స్టాక్ బోర్డులు ఎందుకు పెడుతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత సెగ మొదట ఏపీ సరిహద్దులో ఉన్న జోగులాంబ గద్వాల జిల్లాపై పడింది. మొదట ఏపీలో కొరత ఏర్పడటంతో కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచి భారీగా వాహనాదారులు క్యాన్లు, డ్రమ్ములు తీసుకువచ్చి.. అలంపూర్‌చౌరస్తా, ఉండవల్లి, అలంపూర్, మానవపాడు, ఇటిక్యాల, ఎర్రవల్లి మండలాల పరిధిలోని బంకులపై ఎగబడ్డారు. దీంతో సరిహద్దుల్లోని బంకుల్లో శనివారం నాటికే నో స్టాక్ బోర్డులు పెట్టేశారు. అడపాదడపా లోడ్లు వస్తున్నా.. ఒకరి నుంచి ఒకరికి స్టాక్ సమాచారం పాకుతుండటంతో అధికంగా కర్నూలు ప్రాంతంవారే కొనుగోలు చేస్తున్నారు. అలాగే ఇప్పుడు వరికోతల సీజన్ కావడంతో హార్వెస్టర్, ట్రాక్టర్లకు డీజిల్ ఎక్కువగా అవసరం.. కానీ ఎక్కడా దొరక్కపోవడంతో ఒక జిల్లా నుంచి ఇంకో జిల్లాకు క్యాన్లు పట్టుకుని తిరుగుతున్నారు. ఇక జాతీయ రహదారిపై 90శాతం పెట్రోల్ బంకులు సోమవారం నో స్టాక్ బోర్డులతోనే కనిపించాయి. కొరత ఉండటంతో వాహనాలను నిలిపివేస్తున్నారు. ఒక్క భూత్పూరు వద్ద ఉన్న భారత్ పెట్రోల్ పంపులోనే ఇంధనం లేకపోవడంతో అయిదు వాహనాలను నిలిపివేశారు. అటు శ్రీశైలం హైవేలో మాత్రం పెట్రోల్ అందుబాటులో ఉంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే సరుకు రవాణా తగ్గి.. నిత్యావసరాల ధరలు భగ్గుమనే ప్రమాదం ఉంది. అక్కడక్కడా పెట్రోల్ దొరకుతున్నప్పటికీ డీజిల్ కొరత తీవ్రంగా ఉందని చెప్పవచ్చు. నారాయణపేట మహిళా సమాఖ్య బంకులో రోజుకు 10వేల లీటర్ల డిజీల్ విక్రయం జరిగేది. కానీ ప్రస్తుతం అందుబాటులో లేదని నిర్వాహకులు చెబుతున్నారు.

# రాణాకలాన్ గ్రామ పంచాయతీకి కాంస్య పురస్కారం.



**ఎడపల్లి ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని రాణాకలాన్ గ్రామపంచాయతీకి టిబి రహిత గ్రామపంచాయతీ కార్యక్రమం కింద కాంస్య పురస్కారం లభించింది. జిల్లాలో మొత్తం 517 గ్రామపంచాయతీలలో కేవలం 18 గ్రామపంచాయతీలకు మాత్రమే ఈ ప్రతిష్టాత్మక పురస్కారం దక్కగా, ఎడపల్లి మండలం రాణాకలాన్ గ్రామపంచాయతీ ఏకైకంగా ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా కాంస్య పతకాన్ని గ్రామపంచాయతీ ప్రతినిధులు స్వీకరించారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గెంటె అలేఖ్య శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామాన్ని టిబి రహితంగా మార్చడంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అలాగే ఆరోగ్య సిబ్బంది సమిష్టి కృషి కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ముఖ్యంగా ఏం ఎల్ పి హెచ్ శైలజ, ఏ ఎన్ ఎం దేవకరుణ, ఆశ వర్కర్ల సేవలు ప్రశంసనీయమని, వారి కృషి ఫలితంగానే ఈ అవార్డు సాధ్యమైందని పేర్కొన్నారు. పంచాయతీ సెక్రటరీ రంజిత్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా గ్రామ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ మరిన్ని విజయాలు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# కునేపల్లి గ్రామ పంచాయతీకి కాంస్య పురస్కారం.

రెంజల్,ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):.

రెంజల్ మండలంలోని కునేపల్లి గ్రామపంచాయతీకి టిబి రహిత గ్రామపంచాయతీ కార్యక్రమం కింద కాంస్య పురస్కారం లభించింది. జిల్లాలో మొత్తం 517 గ్రామపంచాయతీలలో కేవలం 18 గ్రామపంచాయతీలకు మాత్రమే ఈ ప్రతిష్టాత్మక పురస్కారం దక్కగా, రెంజల్ మండలం కునేపల్లి గ్రామపంచాయతీ ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా కాంస్య పతకాన్ని గ్రామపంచాయతీ ప్రతినిధులు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మల్లేష్ మాట్లాడుతూ, గ్రామాన్ని టిబి రహితంగా మార్చడంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అలాగే ఆరోగ్య సిబ్బంది సమిష్టి కృషి కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ముఖ్యంగా ఏం ఎల్ పి, ఆశ వర్కర్ల సేవలు ప్రశంసనీయమని, వారి కృషి ఫలితంగానే ఈ అవార్డు సాధ్యమైందని పేర్కొన్నారు. పంచాయతీ సెక్రటరీ కృష్ణ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా గ్రామ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ మరిన్ని విజయాలు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు.



# వడ్ల కుప్పను ఢీకొని యువతి మృతి

మోస్రా (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 27:

రోడ్డుపై ఉన్న వడ్ల కుప్పను ఢీకొని యువతి మృతి చెందిన సంఘటన మోస్రా మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది ?మోస్రాలో బంధువుల ఇంటికి శుభకార్యానికి వచ్చి నిజామాబాద్ వైపు ద్వి చక్ర వాహనంపై ఇద్దరు అక్కా చెల్లెల్లు తిరిగి వెళ్తుండగా మోస్రా శివారులోని ఓ పెట్రోల్ బంక్ సమీపంలో రోడ్డుపై ఆరబోసిన వరి ధాన్యం కుప్పను ఢీకొన్నట్లు స్థానికులు తెలిపారు ఒకరికి తీవ్ర గాయాలు కాగా మరొకరు మృతి చెందారు ఈ సంఘటన గురించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది

# బీర్కూర్‌లో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**బాన్సువాడ ఆర్‌సి: బాన్సువాడ బీర్కూర్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతిని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతులు పట్టి, పూలమాలలు అర్పిస్తూ జై భీమ్ నినాదాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ, యువజన నాయకులు మియాపూరం శశికాంత్, ఉపాధ్యాయులు ఖలీల్ హైమద్, అయ్యల సంతోష్, ఏఎస్ఐ అమర్, వార్డ్ మెంబర్ రఘు పాల్గొని అంబేద్కర్ ఆశయాలపై ప్రసంగించారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ద్వారా సాధికారత వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని వారు సూచించారు.

కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని నల్లజెర్ రిషిత మాట్లాడుతూ, అంబేద్కర్ గారు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కులవ్యవస్థ నిర్మూలన, సమాన హక్కులు కలిగిన సమాజ నిర్మాణం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని



తెలిపారు. భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడిగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ గ్రామ ప్రజలు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# క్యాసంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జెండా ఆవిష్కరించి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు సంబరాలు జరుపుకున్నారు. గ్రామమంతా పార్టీ శుభాకాంక్షలతో కళకళలాడగా కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

కార్యక్రమ ప్రారంభంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం నాయకులు పార్టీ స్థాపన దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ పార్టీ పోషించిన చారిత్రాత్మక పాత్రను గుర్తు చేస్తూ ప్రజా సంక్షేమం, రైతు అభ్యున్నతి, గ్రామీణాభివృద్ధి, పేదల సంక్షేమం కోసం పార్టీ చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను కొనియాడారు.

ఈ సందర్భంగా సర్పంచ్ అడప శ్యామ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రజల ఆశయాలను నెరవేర్చే పార్టీగా రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిందని అన్నారు. గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, పేద ప్రజల సంక్షేమం, రైతు సంక్షేమ పథకాల అమలులో పార్టీ విశేష కృషి చేసిందని తెలిపారు. గ్రామ స్థాయిలో కూడా అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని హామీ ఇచ్చారు.

పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గ్రామాల్లో పార్టీ మరింత బలోపేతం అయ్యేలా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి సేవ



చేయడం ద్వారానే పార్టీకి మరింత ఆదరణ లభిస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజిరెడ్డి నాగిరెడ్డి బాలకిషన్ గౌడ్ బాలరాజు ఆనంద్ గౌడ్ లింగం శివారెడ్డి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం నాయకులు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకుని పార్టీ అభ్యున్నతికి కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## -ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్27(ప్రజాజ్యోతి);**

డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి అన్నారు.సోమవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని జలాల్ పూర్ గ్రామంలో షీటీం ఆధ్వర్యంలో డ్రగ్స్ మరియు మదకద్రవ్యాల నివారణపై గ్రామా ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డ్రగ్స్ వద్దు...జీవితం ముద్దు అనే నినాదంపై ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్బంగా సీఐ మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని, టోల్‌ఫ్రీ నెంబర్ 14500 లేదా సమీపంలో పోలీస్ వారికి తెలియజేయాలని తెలిపారు.అత్యవసర సమయంలో డైల్ 100 కాల్ చేయాలని మహిళలకు షి టీమ్ రక్షణగా ఉంటుందన్నారు. మాదకద్రవ్యాల నిరోధానికి ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మనోహర్,గ్రామా సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,పోలీస్ సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## కిష్టాపూర్‌లో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బీర్కూర్, ప్రజాజ్యోతి,ఏప్రిల్ 27**

కిష్టాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు జెండా ఆవిష్కరించి ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. గ్రామంలో నినాదాలతో సందడి నెలకొంది.గ్రామ అధ్యక్షుడు సంజు మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ అధినేత కే. చంద్రశేఖర్ రావు మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దండు రవి, భైరపురం శంకర్, లింగాపురం శంకర్, నీరడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి143 దరఖాస్తులు



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 27. (ప్రజాజ్యోతి)**

సోమవారం కలెక్టరేట్లో ప్రజావాణి కి 143 దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ మదన్మోహన్, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖ అధికారులు వెంటనే పరిశీలించి. నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.

## దామరాంచ గ్రామంలో బీఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బీర్కూర్,ఏప్రిల్ 27( ప్రజా జ్యోతి )**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీర్కూర్ మండలం దామరాంచ గ్రామంలో వేడుకలను అత్యంత ఘనంగా, అట్టహాసంగా నిర్వహించారు. గ్రామ అధ్యక్షులు అదం పటేల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొంతూరం విట్టల్, కనిగిరి విట్టల్, చించెల్లి శంకర్, అల్లం జగన్, దొంతురాం శైలు, లాలు, అంజయ్య, సుధాకర్, అబ్దుల్, వీరేశం, సభ్యులు మరియు పార్టీ సీనియర్ నాయకులు, యువకులు కార్యకర్తలు, యువకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు పంచుకుని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.




# చిన్న మల్లారెడ్డి గ్రామంలో అభివృద్ధి పరుగులు

**తాగునీటి సమస్య పరిష్కారానికి 10వ వార్డులో బోరు ఏర్పాటు**
**రూ.25 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి**
**ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల్లో గ్రామ సర్పంచ్ భీమయాల లక్ష్మి**







**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే దిశగా పాలకవర్గం ముందుకు సాగుతోంది. గ్రామంలో తాగునీటి కొరత తీవ్రంగా ఉన్న 10వ వార్డు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అక్కడ కొత్త బోరు తవ్వించి నీటి సమస్యకు పరిష్కారం చూపారు.

బోరు ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీమాయల లక్ష్మి రాజు, ఉపసర్పంచ్ కమ్మరి స్వప్న లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ రామా గౌడ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని పనులను పరిశీలించారు. గ్రామ ప్రజలకు ఎండాకాలంలో నీటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ తెలిపారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి వార్డుకు సమాన అభివృద్ధి కల్పించడమే తమ లక్ష్యమని, ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. తాగునీరు, రహదారులు, కాలువలు, వీధిదీపాలు వంటి అన్ని మౌలిక సదుపాయాలను దశలవారీగా కల్పిస్తామని హామీ ఇచ్చారు.

అదే రోజు గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు పాల్గొని లబ్ధిదారుల కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు పక్కా ఇళ్లు అందించడం ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు.

గ్రామ రవాణా సౌకర్యాల మెరుగుదల కోసం రూ.25 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. ఈ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజలకు, విద్యార్థులకు, రైతులకు రాకపోకలు సులభతరం కానున్నాయి. వర్షాకాలంలో బురద, గుంతల సమస్యల నుంచి శాశ్వత ఉపశమనం లభించనుందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామంలో వరుసగా అభివృద్ధి పనులు జరుగుతుండటంతో ప్రజలు గ్రామ పంచాయతీ పాలకవర్గంపై ప్రశంసలు కురిపిస్తున్నారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నాయకులు వెల్లడించారు.

ఈ కార్యక్రమాల్లో గ్రామ పాలకవర్గ సభ్యులు, వార్డు మెంబర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువకులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇస్రోజీవాడి గ్రామస్థుడికి అండగా ఎమ్మెల్యే కటిపల్లి వెంకట రమణారెడ్డి

**హైదరాబాద్‌లో వైద్య చికిత్స కోసం రూ.3 లక్షల ఎల్‌వోసీ మంజూరు**
**బాధలో ఉన్న కుటుంబానికి భరోసా**
**ఎమ్మెల్యే సేవాభావంపై గ్రామస్తుల ప్రశంసలు**

**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన జంగం శివకుమార్‌కు వైద్య చికిత్స కోసం ఎమ్మెల్యే కటిపల్లి వెంకట రమణారెడ్డి అండగా నిలిచారు. హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో కొనసాగుతున్న వైద్య చికిత్సకు అవసరమైన ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో రూ.3,00,000ల ఎల్‌వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేయించారు. దీంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి పెద్ద ఊరట లభించింది.తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న శివకుమార్‌కు అత్యవసర వైద్య సేవలు అందించాల్సిన పరిస్థితి ఏర్పడడంతో కుటుంబ సభ్యులు ప్రజాప్రతినిధులను ఆశ్రయించగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి చికిత్స కోసం ఆర్థిక సహాయం మంజూరు చేయించినట్లు తెలిసింది.

ఈ సందర్భంగా జంగం శివకుమార్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచి వైద్యసహాయం అందించడం మరిచిపోలేమని పేర్కొన్నారు.

స్థానిక నాయకులు మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో వెంటనే స్పందిస్తూ అవసరమైన వారికి సహాయం అందించడం ఎమ్మెల్యే కటిపల్లి వెంకట రమణారెడ్డి సేవా తత్వానికి నిదర్శనమని కొనియాడారు. ప్రజల ఆరోగ్యం, విద్య, అభివృద్ధి, సంక్షేమం కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చెన్నల అనిల్ రెడ్డి, మల్లి గంగయ్య, లోకోటి ప్రవీణ్, కొత్త రాజలింగం, జంగం నాగులు తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండే ఎమ్మెల్యే కటిపల్లి వెంకట రమణారెడ్డి మరింత మందికి అండగా నిలుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

13



## మాచారెడ్డి లో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మాచారెడ్డి ఏప్రిల్ 27.(ప్రజా జ్యోతి)**

మాచారెడ్డి మండలంలో గ్రామ గ్రామాన ఎగిరిన గులాబీ జెండా. 26సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంధర్భంగా మాచారెడ్డి మండల కేంద్రంలో గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జెండాలు ఎగురవేసి కెసిఆర్ కేటీఆర్.గంపగోవర్ధన్ కి అనుకులంగ నినాదాలు చేసారు. మాచారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు పగడాల బాలచంద్రం గజ్యానాయక్ తాండ పార్టీ ఆధ్యక్షులు తోకల కిషన్ వీరి ఆధ్వర్యంలో పార్టీ జెండాలు ఎగురవేసి పార్టీ ఆవీర్బావ వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అరాచకాలు చూసి పార్టి నాయకుల సిద్దాంతాలు నచ్చక బిఆర్ఎస్ పార్టీ లో చేరినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ బిఆర్ఎస్ పార్టిలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమం లో మాజీ సర్పంచ్ హంజినాయక్. అబ్దుల్ ఖాన్. భుక్య బాస్కర్. అజీజ్. గఫార్. వార్డు మెంబర్ స్వామి. ఎజాజ్.అంజయ్య.పడకంటి నర్సింలు. జెసిబి దేవరాజు. మాజీ సర్పంచ్ అంబటి నారాయణ.బూస దేవరాజు. మాజీ ఎంపిటీసి బూస శ్రీను. ఏవి.రాంరెడ్డి ఎడపల్లి శ్రీనివాస్. మల్లేష్ యాదవ్. జైనుల్. దయకర్ రావు.రాజెశ్వర్ రావు. రమెష్. మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్.తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మక్‌పల్లి గ్రామ పంచాయతీలో చలివేంద్రం ఏర్పాటు

**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం తిమ్మక్‌పల్లి గ్రామంలో ఎండాకాలాన్ని దృష్టిలో



ఉంచుకుని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ ప్రజలు, ప్రయాణికులు మరియు కార్మికులకు చల్లని తాగునీరు అందుబాటులో ఉండేలా ఈ చలివేంద్రాన్ని పారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుర్రాల లక్ష్మి మాట్లాడుతూ, మండుతున్న ఎండల నేపథ్యంలో గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు గ్రామ పంచాయతీ ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరమేశ్వర్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ సెక్రటరీ శ్రీనివాస్, రమేష్, నవీన్, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.తిమ్మక్‌పల్లి గ్రామ పంచాయతీ చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అభినందిస్తూ సర్పంచ్ మరియు పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభం



**సదాశివనగర్, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం పద్మాజి వాడిలో ఉపాధి హామీ పనులను సోమవారం సర్పంచ్ లోకోటి సుబ్బారావు. ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కూలీల సంఖ్య పెరిగే విధంగా చూడాలన్నారు. ఉపాధి హామీ పనుల ద్వారా స్థానిక కూలీలకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి హామీ కూలీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బి ఆర్ ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**బీబీపేట్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 27**

బీబీపేట మండల కేంద్రంతో పాటు ప్రతి గ్రామంలో గులాబీ శ్రేణులు 26 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గులాబీ జెండా ఆవిష్కరణ చేసి ఉత్సవాలు నిర్వహించారు. మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎనుగండ్ల రవి జెండా ఎగరవేసిన అనంతరం పార్టీ నాయకులు కేసిఆర్ కు జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కెసిఆర్ ఆధ్వర్యంలో సుదీర్ఘ పోరాటం, కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్షతో ఆనాటి కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో బిఆర్ఎస్ పార్టీ పోషించిన చారిత్రాత్మక పాత్రను గుర్తు చేస్తూ ప్రజా సంక్షేమం, రైతు అభ్యున్నతి, గ్రామీణ అభివృద్ధి, పేదల సంక్షేమం తో పాటు పార్టీ చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేస్తూ ప్రశంసించారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలని ప్రజల్లోకి తీసుకెళ్లాలని గ్రామాల్లో పార్టీనీ మరింత బలోపేతం అయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీపీ పసులాది బాలమణి,



మండల అధ్యక్షుడు ఎనుగండ్ల రవి, మాజీ ఎంపీటీసీ దుంప భూమేష్, సీనియర్ నాయకులు ఎంబరి గంగాధర్, కుర్ల వెంకటేశం, ఆది దుర్గయ్య, అరికల నందు, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ శాఖ సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట

**బిచ్కుంద ప్రజాజ్యోతి ఏప్రిల్ 27**

హైదరాబాదులో సోమవారం నిర్వహించిన రెవెన్యూ, గృహ నిర్మాణాల, శాఖ సమీక్ష సమావేశంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని నిజామాబాద్ కామారెడ్డి జిల్లాల సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జుక్కల్ నియోజకవర్గంలో పోడు భూముల సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఎదురవుతున్న ఇబ్బందులను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం వేగంగా అమలు కావాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

అలాగే కొన్ని ప్రాంతాల్లో ఫారెస్ట్ భూముల సమస్యల వల్ల రైతులు, గిరిజనులు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించి, భూముల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై నిజామాబాద్ జిల్లా ఇంచార్జి, రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క, అలాగే తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,




గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రాఘవపూర్ గ్రామంలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు లక్ష్మయ్య ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో నాయకులు పార్టీ ఆవిర్భావ ప్రాముఖ్యతను వివరిస్తూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాగర్ గౌడ్, చంద్రం, భాష, హరి రెడ్డి, ధనరాజ్ తదితరులు పాల్గొని పార్టీ అభివృద్ధికి కలిసి పనిచేయాలని సంకల్పించారు. గ్రామ ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

# గో వధ నుంచి గో మాతలను కాపాడాలని తహశీల్దార్ కు వినతి



**నాగిరెడ్డిపేట్, ఏప్రిల్27(ప్రజాజ్యోతి):**

గోవులను గో వద నుంచి కాపాడి,గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ గో ఆహ్వాన్ అభియాన్ సభ్యులు సోమవారం వేణుగోపాల స్వామి మందిరం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు భజన ఊరేగింపుగా వెళ్ళి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బిక్షపతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని, గో సంరక్షణ కోసం ప్రత్యేక చట్టం చేయాలని, గో సేవ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని గోవు మన సంస్కృతి, సంప్రదాయం, ఆర్థిక వ్యవస్థకు మూలం అని, దీనిని జాతీయ జంతువుగా గుర్తించి పూర్తి రక్షణ కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గో ఆహ్వాన్ అభియాన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

రుద్రూర్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) : బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పార్టీ జెండా ఆవిష్కరించి బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ గాండ్ల మధు, నాయకులు దౌర్ సాయిలు, ప్రవీణ్, శేఖర్, నరేందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఇస్రోజీవాడిలో బి ఆర్ ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి**

ఇస్రోజీవాడి గ్రామంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు గండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో నాయకులు పార్టీ ఆవిర్భావ ప్రాముఖ్యతను వివరిస్తూ తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్ చేపట్టిన కార్యక్రమాలను గుర్తుచేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నాయకులు ముందుండాలని, గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ సిద్ధం స్వామి మాట్లాడుతూ యువత పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బి ఆర్ ఎస్ కార్యకర్తలు మామిడి రమేష్ కొత్త రాజు గాండ్ల రమేష్ పద్మ రెడ్డి రవీందర్ రెడ్డి కొత్త సురేష్ మల్లి గంగయ్య కడారి మల్లేష్ బాలమల్లు కనికంటి సాయిలు నారాయణ పోశయ్య నాయకులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## గోవు సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

**బీబీపేట్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 27**

బీబీపేట మండల కేంద్రంలో హిందూ ఐక్యవేదిక సభ్యుల ఆధ్వర్యంలో గో సంరక్షణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గో మాతను తీసుకొని హనుమాన్ దేవాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీగా ర్యాలీ నీ తీసుకుంటూ వెళ్లడం జరిగింది. అనంతరం మండల రెవెన్యూ అధికారి గంగాసాగర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గో సంరక్షణ సమితి అధ్యక్షులు పబ్బ యాదగిరి మాట్లాడుతూ గోవులను అక్రమంగా తరలిస్తూ వధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గోవధను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణమే కఠిన చట్టాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక సభ్యులు, గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# తీవ్రమైన వేడిగాలితో జాగ్రత్త వహించాలి

## -డాక్టర్ సూచన

**సదాశివనగర్, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి)**

ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ అస్మ ఆఫ్షన్. సూచించారు.

డాక్టర్ మాట్లాడుతూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిమధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు బయటకు రావడం నివారించాలి. ఉష్ణోగ్రతలు ఎక్కువ ఉన్నందున ఆల్కహాల్, టీ, కార్బొనేటెడ్ మరియు చక్కెర పానీయాలు తీసుకోవద్దు. మసాలా, ఎక్కువ నూనె ఉన్న ఆహారం తగ్గించాలి. ఓ ఆర్ ఎస్ మరియు ప్రోబయోటిక్ పానీయాలు తీసుకోవడం మంచిది.పిల్లలు, పెంపుడు జంతువులను పార్క్ చేసిన వాహనాల్లో వదిలేయకండి. అధిక వేడి సమయంలో శ్రమతో కూడిన పనులు చేయవద్దు.శరీర ఉష్ణోగ్రత పెరగడం, తలనొప్పి, వాంతులు, జ్వరం, తీవ్ర డీహైడ్రేషన్ లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటేవెంటనే వైద్యులను సంప్రదించాలి.పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆశ,అంగన్‌వాడీ సిబ్బంది ద్వారా ఓ ఆర్ ఎస్, రెసోమాల్ అందుబాటులో ఉంచారు. అత్యవసర పరిస్థితుల్లో సమీప వైద్య కేంద్రమును సంప్రదించాలన్నారు. తీవ్రమైన ఎండలు ఉన్నందున వడదెబ్బ తగిలే అవకాశం ఉంది కావున ప్రజలు జాగ్రత్త వహించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప వేడి గాలిలో తిరగవద్దు విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు.



# కుటుంబ కలహాల నేపథ్యంలో భార్య చేత భర్త హత్య నిందితురాలు అరెస్ట్

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 27. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి పట్టణంలోని గోసంగి కాలనీలో చోటుచేసుకున్న హత్య కేసును పోలీసులు త్వరితగతిన ఛేదించి నిందితురాలిని అరెస్ట్ చేశారు.

తేదీ 25.04.2026 న మృతుడి అన్న కోదండం సూరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడింది. అదే రోజు రాత్రి సుమారు 10:00 గంటల సమయంలో కుటుంబ కలహాల నేపథ్యంలో కోదండం లక్ష్మి తన భర్త కోదండం శివాజీపై కొడవలితో మెడపై దాడి చేయగా, అతను తీవ్ర గాయాలవల్ల అక్కడికక్కడే మృతి చెందినట్లు విచారణలో వెల్లడైంది.

సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి, రక్తపు నమూనాలు మరియు ఇతర భౌతిక సాక్ష్యాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం విశ్వసనీయ సమాచారం మేరకు తేదీ 27.04.2026 న కామారెడ్డి రైల్వే స్టేషన్ వద్ద నిందితురాలు లక్ష్మిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఆమె నేరాన్ని ఒప్పుకోవడంతో పాటు, హత్యకు ఉపయోగించిన కొడవలి మరియు రక్తపు మరకలతో ఉన్న చీరను చూపించగా, వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.దర్యాప్తులో మృతుడు మద్యం సేవించడం, జూదం అలవాటు, అలాగే కుటుంబ సమస్యలపై తరచూ భార్యను వేధించడం వలన ఇరువురి




మధ్య తరచూ గొడవలు జరిగేవని తెలిసింది. 25.04.2026 న జరిగిన ఘర్షణలో నిందితురాలు ఆవేశానికి లోనై ఈ దారుణానికి పాల్పడినట్లు వెల్లడైంది.ఈ కేసును కామారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ఇన్‌చార్జ్ డీఎస్పీ శ్రీనివాస్ పర్యవేక్షణలో, పట్టణ ఇన్స్పెక్టర్ బి. నరహరి సమర్థవంతంగా విచారించి నిందితురాలిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్‌కు పంపింది.

# ఊరూరా ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**సదాశివనగర్, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండల కేంద్రంలో గులాబీ శ్రేణులు 26 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వివిధ గ్రామాలలో గులాబీ జెండా ఆవిష్కరణ చేసి ఉత్సవాలు నిర్వహించారు. ఉత్సవాలు మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని ఎల్లారెడ్డి అసెంబ్లీ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్. మండల గ్రామ అధ్యక్ష కార్యదర్శులతో 26 వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఊరూరా వాడవాడలా గులాబీ జెండాలు రెపరెపలాడాయి. సదాశివనగర్ మండల కేంద్రంలో వివిధ గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు టీఆర్ఎస్ జెండాలను



ఆవిష్కరించారు. తెలంగాణ అమరులకు నివాళులు అర్పించారు. అనంతరం కేకులు కట్‌చేసి, స్వీట్లు పంచి, పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు.కేసీఆర్ పోరాట పటిమ, విద్యార్థుల తెగువతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణను సీఎం కేసీఆర్ ప్రగతి పథంలో తీసుకెళు న్నారని ప్రశంసించారు. బంగారు తెలంగాణ కోసం నిరంతరం శ్రమిస్తున్న సీఎం కేసీఆర్ వెంటే ఉంటామని ముక్త కంఠంతో నినదించారు.

# తడి హిప్పర్గ గ్రామంలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బిచ్కుంద ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి**

తడి హిప్పర్గ గ్రామంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు రగునాథ్ భూర్లే.ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో నాయకులు పార్టీ ఆవిర్భావ ప్రాముఖ్యతను వివరిస్తూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గంగాధర్ బర్సంవార్ , లక్ష్మాన్ యాదవ. విజయ్. శివాజీ.భీంరావు. సాయి. ఖాజ్య తదితరులు పాల్గొని పార్టీ అభివృద్ధికి కలిసి పనిచేయాలని సంకల్పించారు. గ్రామ ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.



# రైడ్స్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం..



**రుద్రూర్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) :**

రుద్రూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రైడ్స్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వేసవి శిక్షణ తరగతులను తహసీల్దార్ తారాబాయి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ తారాబాయి మాట్లాడుతూ.. రైట్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వేసవి శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కట్టా శ్రీనివాస్, రైడ్స్ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయుని బృందం, రైడ్స్ సభ్యులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# జనాభా లెక్కల సిబ్బందికి శిక్షణ తరగతులు ప్రారంభం



**ప్రజాజ్యోతి, ఏర్గట్ల:**

దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జనాభా లెక్కలు – 2027 ప్రక్రియలో భాగంగా సోమవారం నాడు ఏర్గట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్యూమరేట్లర్లు, సూపర్వైజర్లకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది.

మండల జనాభా లెక్కల అధికారి తహసీల్దార్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనాభా లెక్కల సేకరణ అనేది దేశ అభివృద్ధి ప్రణాళికలకు అత్యంత కీలకమని, ఎనుమరేటర్లు ఎంతో బాధ్యతగా, ఖచ్చితమైన వివరాలను సేకరించాలని సూచించారు. ఈ శిక్షణలో మండలంలోని 29 మంది ఎనుమరేటర్లు (టీచర్లు), 6 గురు సూపర్వైజర్లు (టీచర్లు) పాల్గొంటున్నారని తెలిపారు .మూడు రోజుల పాటు ఈ శిక్షణా తరగతులు కొనసాగుతాయనీ తెలిపారు.ట్రైనర్లు ఐలాపూర్ రాజు మరియు క్యాతం నరేందర్ లు ఎనుమరేటర్లకు డిజిటల్ మరియు మాన్యువల్ పద్ధతుల్లో డేటా సేకరణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లయ్య మండల విద్యాధికారి (ఎం ఈ ఓ) ఆనంద రావ్, మండల రెవిన్యూ ఇనస్పెక్టర్ సదానందం, ఏర్గట్ల గ్రామ పాలనాధికారి (వి ఆర్ ఓ) వెంకటేష్, ఇతర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలి...




రుద్రూర్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) : గోఆరాధన ఉద్యమం కార్యక్రమంలో భాగంగా గోరక్ష సేవకులు, హిందూ సంఘాల నాయకులు సోమవారం రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ తారాబాయికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని, గో హత్యను నిషేధించాలని, గో సంతతి కాపాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్ గౌడ్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ, వెంకటేశం, బొజగౌండ అనీల్, పత్తి రాము, గణేష్, కటికే రామ్ రాజ్, పార్వతి మురళి, ఎముల గజేందర్, మహిపాల్, వీరేశం సెట్, కేవి మోహన్, బజరంగ్దళ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలి

## కమ్మర్‌పల్లిలో 'గో ఆరాధన' ఉద్యమం



కమ్మర్‌పల్లి ( ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 27 : దేశవ్యాప్తంగా గోవులను సంరక్షించాలని, ఆవును జాతీయ గోమాతగా ప్రకటించాలని కోరుతూ కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం భారీ నిరసన, వినతి కార్యక్రమం నిర్వహించారు.

?గో ఆరాధన ఉద్యమంలో భాగంగా సమితి సభ్యులు స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని తహసీల్దార్ జి. ప్రసాద్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. దేశవ్యాప్తంగా గో సంరక్షణ చట్టాలను బలోపేతం చేయాలని, గోవుకు జాతీయ హోదా కల్పించాలని కోరుతూ భారత రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్ మరియు ముఖ్యమంత్రి గారికి తమ విన్నపాన్ని పంపాలని వారు కోరారు.

ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ.. గోవు కేవలం ఒక జంతువు మాత్రమే కాదని, భారతీయ సంస్కృతికి మరియు హిందూ ధర్మానికి మూలస్తంభమని పేర్కొన్నారు. ఈ డిమాండ్‌కు మద్దతుగా మండలవ్యాప్తంగా ప్రజల నుండి సేకరించిన సంతకాల పత్రాలను కూడా అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దొంతుల రమణయ్య, ఉట్నూరు రాజశేఖర్, మర్యాల నాగభూషణం, భోగ రామస్వామి, నరేందర్ (డిష్), రెంజర్ల గంగాధర్, చింత ప్రవీణ్, గుండోజీ రవీందర్, నల్ల గణేష్ గుప్తా, జొన్నల భూపతి, ఆమెటి శంకర్, అజయ్, ఇడ్లి రఘు, పోల్కం నవీన్, ధాత్రిక రాజ్ కుమార్, మగ్గిడి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి.

**కోటగిరి, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి.**




కోటగిరి బృందావనం గో రక్షా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మాశెట్టి ఆదిత్య గుప్త మాట్లాడుతూ, గో మాత ను జాతీయ జంతువు గా ప్రకటించాలని భారతదేశమంతటా జరుగుతున్న ఉద్యమం లో భాగంగా సోమవారం కోటగిరి మండల ప్రజలు తో కలసి భారీ ర్యాలీ గా వెళ్లి ఎం.ఆర్.ఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. గో మాత ను జాతీయ జంతువు గా ప్రకటించడం ఎంతైతే ముఖ్యమో కోటగిరి లో బృందావనం గోశాల ను నిర్మించాలన్నది కూడా అంతే ముఖ్యమని వారు తెలిపారు. కులాలకి,మతాలకి, ప్రాంతాలకి, పార్టీలకి, అతీతంగా గోవు అనేది విశ్వ జనని అని వారు తెలిపారు. ఈ మహా కార్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఇతర మతాలకు మనం గౌరవిస్తూనే మన సనాతన ధర్మాన్ని కాపాడుకునే పూర్తి బాధ్యత మనందరిదని వారు తెలిపారు. ఇతర మతాలకి కేటాయించినట్లుగానే సనాతన హిందూ ధర్మం కొరకు కోటగిరి లో బృందావనం నిర్మాణం కొరకు 20 ఎకరాల ప్రభువత్వ భూమిని కేటాయించవల్సిందిగా కోటగిరి మండల ప్రజలు కోటగిరి ఎం.ఆర్.ఓ. గారికి వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ఈ బృందావనం లో మొదటి మెట్టు గా గోశాల ను నిర్మించుకుని భవిష్యత్తు లో వేద పాఠశాల, హనుమాన్ వ్యయం శాల, ధ్యాన మందిరం, మరియు గీతా భవన్ ను ఏర్పాటు చేసుకునే దిశగా ప్రణాళిక ఉన్నందున వీటిని దృష్టి లో పెట్టుకుని 20 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించవల్సింది గా ఎం.ర్.ఓ. గారికి కోటగిరి మండల ప్రజలు వినతి పత్రం ఇచ్చినట్లు గా తెలుస్తుంది. ఈ కార్యక్రమం లో బృందావనం వ్యవస్థాపక అధ్యక్షులు మాశెట్టి ఆదియ్య గుప్త , ప్రధాన కార్యదర్శి శివశ్రీనివాస పసి సార్ , సహాయ కార్యదర్శి లింగారం , అదనపు సహాయ కార్యదర్శి తోట శ్రీకాంత్, కోశాధికారి శివయ్య చారి, సహాయ కోశాధికారి వెంకటేశం , ఎన్నారై కోనేరు శశాంక్, శివచరణ్ పటేల్ ,గరిదాస్ గంగాధర్,బార్ల రమేష్. తదితరులు పాల్గొన్నారు..

# సీసీ కెమెరాల ప్రాముఖ్యత...సైబర్ నేరాల పట్ల అవగాహన

**రుద్రూర్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) :**






రుద్రూర్ మండలంలోని రాయకూర్ గ్రామంలో సోమవారం ఎస్సై సాయన్న ఆధ్వర్యంలో "మన
ఊరు – మన భద్రత – మన అభివృద్ధి" కార్యక్రమాన్ని నిర్వహించి,సైబర్ నేరాలు,మాదకద్రవ్యాలు, సీసీ కెమెరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సాయన్న మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రధాన కూడలిల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలను అరికట్టవచ్చని సూచించారు. అదేవిధంగా మాదకద్రవ్యాలు, రహదారి భద్రత యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. డీజే (ఐజీ) అవాంతరాలను అరికట్టడానికి, మైనర్లు వాహనాలు నడపకుండా నిరోధించడానికి ఒక తీర్మానం చేయడం జరిగిందన్నారు. రహదారి భద్రతను పెంపొందించడానికి ట్రాక్టర్ల వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లను అతికించడానికి ప్రణాళిక రూపొందించారు. ముఖ్యంగా వర్షాకాలంలో, సురక్షితం కాని అరిగిపోయిన చక్రాలతో ట్రాక్టర్ల రాకపోకలను నివారించడం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగమ్మ గంగారాం, అనిల్ పటేల్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మోర్తాడ్లో ఘనంగా బిఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మోర్తాడ్ ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి)**

మోర్తాడ్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించాయి. మోర్తాడ్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తల కృషితోనే పార్టీ బలోపేతమైందనీ అన్నారు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏలియా స్థానిక సర్పంచ్ ఆనంద్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మైనర్లకు తంబాకు విక్రయంపై కఠిన చర్యలు: నందిపేట్ ఎస్సై




నందిపేట్: మైనర్లకు తంబాకు, గుట్కా ఉత్పత్తులు విక్రయిస్తున్న దుకాణాలపై కఠిన చర్యలు తప్పవని నందిపేట్ ఎస్సై శ్యామ్ రాజ్ హెచ్చరించారు. నశా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం కింద సోమవారం నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. స్కూల్‌ల సమీపంలోని పాన్ షాపులపై విస్తృత తనిఖీలు చేపట్టగా, నిబంధనలకు విరుద్ధంగా మైనర్లకు తంబాకు, గుట్కా విక్రయం జరుగుతున్నట్లు గుర్తించారు. సంబంధిత దుకాణాలపై కేసులు నమోదు చేసి, యజమానులకు కఠిన హెచ్చరికలు జారీ చేసినట్లు ఎస్సై తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## వేంపల్లి చెరువు పూడిక తీత పనులు ప్రారంభం

**ముప్కాల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి:**

ముప్కాల్ జాతీయ ఉపాదిహామీ పథకం ద్వారా మండలంలోని వేంపల్లి గ్రామంలో సోమవారం రోజు ఉదయం గ్రామ శివారులో ఉన్న చింతల కుంట చెరువు పూడికతీత పనులను సర్పంచ్ మహేష్ యాదవ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు మట్టిని అవసరం ఉన్న గ్రామ రైతులకు పంట భూముల్లో వేసుకోవడానికి అనుమతిని గ్రామపంచాయతీ ద్వారా ఇవ్వడం జరిగిందని సర్పంచ్ అన్నారుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# టియుసిఐ ఆధ్వర్యంలో మే డే పోస్టర్ల ఆవిష్కరణ.

**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 27..**
బోధన్ పట్టణంలోని రాకాసి పేటలో గల వాటర్ ట్యాంక్ వద్ద సోమవారం టీయూసీఐ ఆధ్వర్యంలో 140 వ మేడే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ 1886 మే ఫస్ట్ నా అమెరికా దేశంలోని చికాగో నగరంలో 8 గంటల పని దినంకై పనికి తగిన ప్రతిఫలం ఇవ్వాలంటూ పని స్థలాల్లో మెరుగైన పరిస్థితులు కావాలని పెట్టుబడిదారుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన దినమే మేడే అని వివరించారు. అయితే 140 సంవత్సరాల తర్వాత దేశంలో నేటి పాలకులు నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులను 10,12 గంటలు పని చేయాలని అంటూ చట్టాలు చేస్తున్నదని మండిపడ్డారు. దేశంలో కార్మిక వర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న హక్కులను కాలరాస్తున్నదని తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఎంతోమంది నైపుణ్యంతో చదువులతో కొలువుల కోసం ఎదురు చూస్తుంటే వారికి సరియైన ఉద్యోగ అవకాశాలను కల్పించడం లేదని, కాంట్రాక్టు /ఔట్సోర్సింగ్ ఉద్యోగాలతోనే కాలం వెళ్లబుచ్చుతున్నారని వారికి పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించడం లేదని కార్మికులు తమ హక్కుల కోసం




సమ్మె చేసే హక్కును లేకుండా చేసి బానిసలుగా మార్చేస్తున్న నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా దురాక్రమణ యుద్ధానికి యుద్ధ బారాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు మక్కయ్య, జ్ఞానేశ్వర్, నారాయణ, రాజు, బాబు, సత్యనారాయణ, గంగారాం, దరి, సూర్యప్రకాష్,కార్మికులు పాల్గొన్నారు.

## గోవూర్ లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు




**మోస్రా (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 27 :**
?మోస్రా మండలం గోవూర్ గ్రామంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్న అబ్బయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు బీఆర్ఎస్ పార్టీపై పార్టీ అధినేత కేసీఆర్ పై ప్రజలకు ప్రగాఢ నమ్మకం ఉందని, రాబోయేది తమ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేసారు కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు కేసీఆర్ మక్బూల్,గ్రామ కమిటీ అధ్యక్షులు బర్దిపూర్ శ్రీనివాస్ రెడ్డి,శేఖర్ గౌడ్,మాధవరెడ్డి,దొడ్ల సతీష్,మాజీ వైస్ ఎంపీపీ కత్తె శంకర్,వెంకట్ రెడ్డి,మైనార్టీ సదర్,మైముద్,సంఘ సాయిలు, బుద్ధుల కిరణ్,సుధాకర్ చారి,అనిల్ గౌడ్,సంతు,కుర్నాపల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## సెన్సెస్ 2027 శిక్షణ కార్యక్రమం ప్రారంభం

ముప్కాల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నా భారతదేశ జనాభా గణన 2027 లో భాగంగా నేడు ముప్కాల్ మండలం లో ఛార్జ్ ఆఫీసర్ తహసీల్దార్ ముంతాజ్ బుద్దీన్ గారు అడిషనల్ ఛార్జ ఆఫీసర్ విద్యాధికారి వీ గంగారాం లు ప్రారంభించారు. ఈసందర్భంగా ఛార్జ్ ఆఫీసర్ ముంతాజ్ బుద్ధిన్ మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమాన్ని మినిమలేటర్లు నేర్చుకొని జనగణలో ఉపయోగించుకోవాలని అన్నారు. మాస్టర్ ట్రైనర్ ప్రవీణ్ రెడ్డి గారు మల్లికార్జున్ గారు మండల ఎన్యూమరేటర్ మరియు సూపర్ వైసర్ లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## సెన్సెస్ మూడు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది




ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) ఏప్రిల్. 27
ఇందల్వాయి మండల కేంద్రంలోని ఏకలవ్య పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన సెన్సెస్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని ఇతరులతో పంచుకోవడం ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు ఈ విధంగా పరస్పరగా నేర్చుకోవడం ద్వారా సమాజాభివృద్ధికి దాహోపడుతుందని శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మార్వో బాలయ్య మాట్లాడుతూ ఎదుగుతున్న పిల్లలకు శిక్షణ తరగతులు తప్పనిసరిగా నిర్వహించవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. శిక్షణ ద్వారా పిల్లలకు వ్యక్తిగత వికాసం మెరుగుపడి వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి గాయత్రి మేడం ఫీల్డ్ ట్రైలర్ శ్రీనివాస్ గౌడ్ విజయ రావు పలువురు ఉపాధ్యాయిని ఉపాధ్యాయురాలు పాల్గొని విజయవంతం చేశారు

## గో సంతతి కాపాడాలని తహసీల్దార్ కు వినతి

మోస్రా (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 27 : దేశ వ్యాప్త 'గో ఆరాధ ఉద్యమం' లో భాగంగా సోమవారం హిందూ సంఘాల ఆధ్వర్యంలో మోస్రా మండల తహసీల్దార్ ధన్ వాల్ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా హిందూ సంఘ నేతలు మాట్లాడుతూ గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలి గో హత్యలను నిషేధించి గో సంతతిని కాపాడాలనే ప్రధాన డిమాండ్ లతో వినతి పత్రం సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు గోవధ చట్టాలను కఠినతరం చేయాలని కోరారు కార్యక్రమంలో హిందూ సంఘాల సభ్యులు జగదీశ్,సాయి కుమార్,సుదర్శన్ గౌడ్,హన్మా గౌడ్, సాయిలు,మనోహర్, భద్ర సాయిలు,ఆనంద్, చింటూ తదితరులు పాల్గొన్నారు



## గోమాతకు జాతీయ హోదా కల్పించాలని డిమాండ్

**బోధన్ పట్టణంలో బైక్ ర్యాలీ..**



ప్రజా జ్యోతి. బోధన్ ఏప్రిల్ 27..
బోధన్ పట్టణంలోగోమాతను దేశమాతగా, జాతీయ ప్రాణిగా గుర్తించాలని కోరుతూ సోమవారం బోధన్ పట్టణంలో సోమవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఏక చక్రేశ్వర గోశాల నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా సాగింది.ర్యాలీ అనంతరం తహసీల్దార్ విట్ఠల్ కు గోశాల నిర్వాహకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు మాట్లాడుతూ గోమాత మన భారతీయ సంస్కృతికి ప్రతీకగా, వ్యవసాయానికి ఆధారంగా, ఆర్థిక వ్యవస్థకు మూలస్థంభంగా నిలుస్తుందని పేర్కొన్నారు. గోమాతను దేశమాతగా, జాతీయ ప్రాణిగా గుర్తించడం ద్వారా గౌరవం పెంపొందించడంతో పాటు సంరక్షణకు మరింత ప్రాధాన్యం కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు, గోశాల నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోధన్ కోర్టులో చలి వేంద్రం




**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 27..**
బోధన్ కోర్టు ప్రాంగణంలో మండల న్యాయ సేవ సంస్థ, బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కక్షిదారుల దాహార్తి తీర్చడానికి సోమవారం చలివేంద్రం ప్రారంభించారు. మజ్జిగ కూడా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి వరోధిని, సీనియర్ సివిల్ జడ్జి కాంచన రెడ్డి, ప్రథమ శ్రేణి జూనియర్ సివిల్ జడ్జి మార్కెల్ పూజిత, అదనపు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శివసాయి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు దేశాయ్, ఉపాధ్యక్షులు కె. విద్యాసాగర్, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, ప్రభుత్వ న్యాయవాదులు, న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగం పై ఫిర్యాదు.

రెంజల్, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి ):
రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామపంచాయతీలో 15వ ఆర్థిక ఫైనాన్స్ నుండి ఉపసర్పంచ్ సంతకము లేకుండా సర్పంచ్ మరియు కార్యదర్శి చెక్కులను డ్రా చేసి పంచాయతీ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని గ్రామానికి చెందిన యువకులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.మార్చ్ 31,2026 నాడు గ్రామ పంచాయితీ 15వ ఆర్థిక ఫైనాన్స్ నుండి ఉప సర్పంచ్ సంతకం లేకుండా చెక్కులను డ్రా చేయడం జరిగిందని, ఇట్టి విషయం పై డిఎల్పిఓ కు కూడా సమాచారం ఇవ్వడం జరిగిందని, సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకొని దుర్వినియోగం చేసిన సొమ్మును వారి వద్ద నుండి రికవరీ చేసి రికవరీ చేసిన మొత్తము గ్రామ అభివృద్ధి కి వినియోగించాలని కలెక్టర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమం లో రఫీక్ ఖాన్, అర్జున్, నరేష్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.